# హృదయశుద్ధిగలవారు

## Pure in Heart

*హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు. మత్తయి 5:8.*

## ఉపోద్ఘాతం

పదనిర్వచనం :

శుద్ధి - కతరోస్ (katharos) : కళంకము లేకుండా, మచ్చ లేకుండా మరియు అపరిశుద్ధమైన మిశ్రమం నుండి విడుదల (దుర్మార్గమైన వాంఛ నుండి విడుదల, అపరాధం నుండి విడుదల).

హృదయం - కార్డియా (kardia) : భౌతిక జీవితం యొక్క ముఖ్య అవయవం. ఇది మానవుని మానసిక మరియు నైతిక చర్యలైన బుద్ధి గల మూలకం గాను మరియు ఉద్రేకపూరిత మూలం గాను నిలుస్తుంది.

చూచుట - హోరావో (horao) : శరీర సంబంధమైన దృష్టి లేదా మానసికమైన గ్రహించుశక్తి. సాధారణంగా ఇది గ్రహించేశక్తిగా వాడబడింది (ముఖ్యంగా దృష్టి నుండి ఫలితంగా వచ్చే గ్రహించేశక్తి).

"కతరోస్" అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడిన "శుద్ధి" అనే పదాన్ని క్రొత్తనిబంధన గ్రంథకర్తలు వాడిన లేఖనాల జాబితా ఇక్కడ ఉంది. "హృదయశుద్ధి" వైఖరి గల క్రైస్తవుల కొరకు ఉన్న ఆశీర్వాదం దేవుని చూడటమే. కనుక "శుద్ధి" అనే దైవిక అర్థాన్ని గ్రహించటానికి మనం జాగ్రత్త పడదాం. మన కోసం దృష్టిని దేవుని వాక్యమే నిర్వచించేలా చేద్దాం; లేదంటే దేవుడ్ని ఆయన కాని విధానంలో చూడటానికి అవకాశముంది. బహుశ "ఒకే దేవుని"కి సంబంధించిన వివిధ కోణాలలో చూసే దృష్టి ఉందని చెప్పటం మంచిది. పౌలు దేవుని యొక్క అన్ని ఇతర దృక్పథాలను దేవుళ్ళని పిలువబడు వారుగా గుర్తించాడు. దేవతలనబడినవారిని, విగ్రహాలను పౌలు గుర్తించాడు (1 కొరింథీ. 8:4-6). ఇవి కాక ఇలాంటివి అనేకమైనవి ఉన్నాయి.

ఒక పదం యొక్క అర్థం తెలుసుకోవాలంటే గ్రంథకర్త ఆ పదాన్ని చారిత్రాత్మకంగా మరియు సాహిత్యపరంగా ఏ సందర్భంలో వాడాడో తెలుసుకోవటమే మార్గం. ఈ క్రింద ఉన్న లేఖనాలకు బైబిలు వ్యాఖ్యాన సూత్రాన్ని దయచేసి అన్వయించి చూడండి:

> *మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద ధ్యానముంచుకొనుడి. ఫిలిప్పీ. 4:8.*

ప్రజలు తమ మనస్సులను నింపుకునే తలంపులే వారు ఆలోచించటానికి అందు బాటులో ఉన్న విషయాలైయున్నవి. క్రైస్తవ విలువైన పద్ధతిలోని అభివృద్ధి కోసం అందరూ చేయవలసిన జీవ నియమములు ఏవో పైన చెప్పబడ్డాయి, దయచేసి వాటిని గమనించండి. ఏది మంచిది మరియు ఏది చెడ్డది అని ముందుగా మనకున్న గ్రహింపు నుండి క్రైస్తవులమైన మనం అనుదినం మనమెదుర్కొను పరిస్థితులను చూస్తాం. విషయాలను మనమెలా చూస్తామో అనేదే -మన సంపూర్ణ దృక్పథం (paradigm). మనం చూసే విధానాన్ని బట్టి పరిస్థితిని వివరిస్తాం. ఏ పరిస్థితిలోనైనా మనం ఎక్కడ "కూర్చుంటామో" అక్కడ "నిలబడతాము".

గమనిక: "ఏవి" (ఫిలిప్పీ. 4:8లో ఉన్న విభాగం) అనే విభాగానికి చెందిన మొదటి నియమం సత్యం. మన వ్యక్తిగత విలువైన పద్ధతి అనేది మన జీవితం యొక్క దారి పటము **(road map)**. ఇది మన ప్రపంచ దృక్పథము. ఇది జీవితం యొక్క వాస్తవికత వలె అక్షరాలా అదే మాదిరిగా ఉండాల్సిన అవసరత లేదు. క్రైస్తవులమైన మనం మన విలువైన పద్ధతులను దేవుని సత్యానికి సరిపడేవిగా ఉన్నవో లేవో చూసుకుంటూ వాటిని సరిచేస్తూ కొనసాగేవారమైయున్నాం.

> *ఉపదేశసారమేదనగా, పవిత్ర హృదయము నుండియు, మంచి మనస్సాక్షి నుండియు, నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమయే. 1 తిమోతి 1:5.*

తప్పుడు సిద్ధాంతాలను బోధించకుండా ఉండేలా కొంత మంది మనుష్యులకు ఆజ్ఞాపించుటకై పౌలు తన అపోస్తలత్వం యొక్క అధికారాన్ని బట్టి తిమోతిని ఎఫెసులో వదిలిపెట్టాడు. తప్పుడు సిద్ధాంతాలు దేవుని పని కంటె ఎక్కువ భేదాభిప్రాయాలనే తీసుకువస్తాయి. ఒక క్రైస్తవుని "స్వభావం" కొరకైన దేవుని పని యొక్క ఫలితాన్ని ఈ లేఖనం చూపిస్తుంది. పవిత్ర హృదయం, మంచి మనస్సాక్షి మరియు నిష్కపటమైన విశ్వాసం అనేవి ఆయన రాజ్యం కొరకు బిడ్డలను అభివృద్ధి పరచుటకు క్రీస్తునందు దేవుని కార్యక్రమంలోని ఫలితాలైయున్నాయి.

గమనిక: క్రొత్త నిబంధన ఆజ్ఞలు అనేవి కనిపించే జీవిత స్వభావాన్ని వివరించే నియమాలై యున్నాయి. అవి లోపలి నుండి బయటకు పని చేస్తాయి; అంటే హృదయంతో/ఉద్రేకంతో (cogntive/affective) నేర్చుకోవటం నుండి ఒకని అలవాట్ల వరకు - వ్యక్తిత్వం నుండి ప్రవర్తన వరకు పనిచేస్తాయి. హృదయంతో మరియు ఉద్రేకంతో నేర్చుకోవటం అనేది ప్రతి వ్యక్తి లోపల అమర్చబడింది. ఈ రీతిగా ప్రజల వ్యక్తిత్వాలు, గుణాలు అభివృద్ధిఅవుతాయి.

> *విశ్వాసమర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను. 1 తిమోతి 3:9.*

పవిత్రమైన మనస్సాక్షి అనేది పాపం యొక్క అపరాధం నుండి విడుదల కలిగియుంది (మత్తయి 18:3; హెబ్రీ. 9:14; 10:1-4).

*త్వరపడి యెవని మీదనైనను హస్తనిక్షేపణము చేయకుము. పరుల పాపములలో పాలివాడవై యుండకుము. నీవు పవిత్రుడవుగా ఉండునట్లు చూచుకొనుము. 1 తిమోతి 5:22.*

ఇది అపరిశుద్ధమైన ఉద్దేశాల చేత పురికొల్పబడిన ప్రవర్తనను సూచిస్తుంది. పక్షపాతము గాని అనుకూలత గాని లేకుండా పౌలు యొక్క సూచనలను పాటించాలని తిమోతికి చెప్పబడింది.

*నా ప్రార్థనలయందు ఎడతెగక నిన్ను జ్ఞాపకము చేసికొనుచు, నీ కన్నీళ్లను తలచుకొని, నాకు సంపూర్ణానందము కలుగుటకై నిన్ను చూడవలెనని రేయింబగలు ఆపేక్షించుచు, నీయందున్న నిష్కపటమైన విశ్వాసమును జ్ఞాపకము చేసికొని, నా పితురాచార ప్రకారము నిర్మలమైన మనస్సాక్షితో నేను సేవించుచున్న దేవునియెడల కృతజ్ఞుడనై యున్నాను. 2 తిమోతి 1:3.*

1 కొరింథీ. 4:1-5 చూడండి.

*నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము. 2 తిమోతి 2:22.*

*పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు; వారి మనస్సును వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడియున్నవి. తీతు 1:15.*

చిన్నపిల్లలు మనస్సులో, హృదయంలో మరియు మనస్సాక్షిలో పవిత్రులైయున్నారు. దేవుని రాజ్యము అలాంటి వారిదే (లూకా 18:17). వారు ఎటువంటి కపటం లేకుండా పవిత్ర హృదయంతో ప్రజల్ని, దేవుడ్ని మరియు ఆయన సృష్టిని కలుస్తారు (యోహాను 1:47). వారి తల్లిదండ్రులు గనుక ఈ వైఖరితో వారిని పెంచినట్లయితే పిల్లలు వారి వ్యక్తిత్వంలో దీనిని ఒక భాగంగా అభివృద్ధి పరచు కుంటారు. వారు యేసును పరిశుద్ధంగా చూసి ఆయనకు శిష్యులుగా మారతారు. ప్రజలందరికి ఇట్టి అవకాశం ఉంది. అయితే కొంతమంది వారిలో దేవుడు సృష్టించిన తమ అవసరతలను తీర్చుకోవటానికి వారి స్వంత మార్గాన్ని ఎన్నుకుంటారు. వారు విఫలమైనప్పుడు మానవుడ్ని, దేవుడ్ని మరియు ఆయన సృష్టిని చేరుటలో అపరిశుద్ధమైన మార్గాలను వృద్ధి చేసుకుంటారు. అప్పుడు వారి బాల్య మనస్సులు అపవిత్రంగాను అవిశ్వాసంగాను మారతాయి.

*మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునైయుండి, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనం దేవుని సన్నిధానమునకు చేరుదము. హెబ్రీ.10:22.*

యేసుక్రీస్తు యాజకత్వం ద్వారా దేవుని దగ్గరకు చేరాలని హెబ్రీ క్రైస్తవులకు చేయబడిన విన్నపమే ఈ లేఖనం కోసం సందర్భమై వుంది. విన్నపంలో ఒక మూలకం ఏమిటంటే - మారుమనస్సు నొందిన క్రైస్తవులు విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడుట అనే సిద్ధాంతం ప్రకారం యేసురక్తం చేత నిరంతరం కడగబడుతున్నారు (రోమా 4:25; 1 యోహాను 1:7). ఫలితం ఏమిటనగా, వారు దేవునితో సమాధానాన్ని కలిగియుంటారు; కాబట్టి, వారు దేవుని సన్నిధిలోకి రావడానికి ఇష్టపడాలి (రోమా 5:1).

*తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా - దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోక మాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే. యాకోబు 1:27.*

"భక్తి" అనే పదం గ్రీకు పదమైన "తెరెస్కియా" (thereskia) నుండి తర్జుమా చేయబడింది. ఇది "భక్తి" అనే దానిని బయటకు కనిపించేదిగా (external aspect) చూపిస్తుంది. ఈ పదం వాడబడిన అపొ. కార్య. 26:5 మరియు కొలొస్స. 2:18 సందర్భాలను చూడండి. అపవిత్రం కానిది ఏమిటి మరియు వాస్తవం కానిది, మోసపూరితమైంది ఏమిటి అనే వాటి మధ్యలో ఉన్న వ్యత్యాసాన్ని చూపించటానికి యాకోబు ఈ పదాన్ని వాడాడు.

*అయితే పైనుండి వచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధాన కరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునై యున్నది. యాకోబు 3:17.*

"జ్ఞానము" అనే పదానికి ఒక నిర్వచనం ఏమిటంటే జీవితానుభవాలకు సత్యాన్ని అన్వయించే సూత్రమే జ్ఞానము. నేర్చుకోవటంలో చివరి స్థానమైన -జ్ఞానంతో ప్రవర్తించుట అనేది సత్యాన్ని నేర్చుకోవటం (హృదయంతో) మరియు సత్యంలో విశ్వాసాన్ని (ఉద్రేకంతో) కలిగియుండటం ద్వారా కలిగే ఫలితమై వుంది. కొండ మీద ప్రసంగంలో సంతోషకరమైన వ్యక్తిగా మారుటను గూర్చిన సత్యాన్ని యేసు మనకు బోధించాడు. ఆయన జ్ఞానము పవిత్రమైనది. అది నిర్దోషమైనది. సత్యాన్ని మనం లోపల ఉంచుకున్నప్పుడు మాత్రమే క్రైస్తవులమైన మనం దానిని మన జీవిత అనుభవాలకు అన్వయిస్తాం.

*మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారై యుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి. 1 పేతురు 1:23.*

క్రైస్తవులు లోబడిన సత్యము మన క్రొత్త జన్మలో చూపబడుతుంది. తిరిగి జన్మించుటలో చివరి ప్రక్రియ అనేది మన పాపాల విమోచన నిమిత్తం మనం పొందే బాప్తిస్మమై వుంది (రోమా 6:17). పేతురు మాట్లాడిన "శుద్ధ హృదయము" అనగా పాపము కొరకైన అపరాధం నుండి విడుదల పొందటం. లోకంలో ఉన్న పాపి శుద్ధ హృదయం కలిగియుండటానికి ఒకే ఒక మార్గం ఉంది. అది, బాప్తిస్మమునందు నీటిలో యేసుతో కూడా చనిపోవటం (అపొ. కార్య. 8:36-39; రోమా 6:4).

*పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను, ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకము చేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను. 2 పేతురు 3:2.*

అపరిశుద్ధమైన మనస్సులో తప్పుడు సిద్ధాంతాలు ఫలితమిచ్చేలా, నిజమైన సిద్ధాంతాలు పవిత్రమైన మనస్సులను ఇస్తాయి.

*ప్రియులారా, యిప్పుడు మనం దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్టుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. ఆయనయందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడైయున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును. 1 యోహాను 3:2,3.*

మన పాఠంలో "హృదయశుద్ధి" గల వైఖరి దగ్గర మనం ఉండాలని కోరుతున్న చోటుకు అపొస్తలుడైన యోహాను మనల్ని తీసుకువచ్చాడు. మన ప్రభువు మన కోసం వచ్చేటప్పుడు నమ్మకస్తుడైన క్రైస్తవుడు పొందే క్రొత్త శరీరాన్ని గూర్చి బహుశ యోహాను మాట్లాడుచున్నాడు. యేసుక్రీస్తు దైవికమైన వ్యక్తిగా ఆయన ఎలా ఉంటాడో అనేది క్రైస్తవులకు తెలుసు. ఆయన ఆత్మీయ శరీరం యొక్క రూపాన్ని గూర్చి మనకు అంతగా తెలియదు; కాబట్టి, మన పునరుత్థాన శరీరాలను గూర్చి కూడా మనకు తెలియదు. కాని ఇది అక్షయమైనదని, మహిమాయుక్తమైనదని మరియు శక్తివంతమైనదని మనకు తెలుసు (1 కొరింథీ. 15:42-44). యేసు కలిగియున్నటువంటి ఈ అద్భుతమైన శరీరాన్ని పొందాలన్న నిరీక్షణ మనకున్నట్లయితే, మన "స్వభావము" (దేవుని యొద్ద నుండి వచ్చిన మన ఆత్మలు) ను మనం పవిత్రపరచుకోవాలని ఆశిస్తామని యోహాను తెలియజేస్తున్నాడు. మన "స్వభావము" ఇప్పుడు మన క్రొత్త శరీరం కొరకు సిద్ధపరచ బడుతూ ఉంది. మరొక మాటలో, యేసు కలిగియున్నటువంటి శరీరాన్ని గూర్చి మనకు పెద్దగా తెలియదు. అయితే యేసు యొక్క వ్యక్తిత్వం గూర్చి మనకు తెలుసు. కాబట్టి ఆ వ్యక్తిత్వం వలె మన "స్వభావము"ను వృద్ధిపరచుకోవాలని ఆశిస్తాం. ఆయన పవిత్రుడైయున్నట్లుగా మనల్ని మనం పవిత్రపరచుకోవాలి.

## పాఠం

పైన చెప్పబడిన లేఖనాల నుండి "శుద్ధి" అనే పదం యొక్క అర్థాన్ని గూర్చి మనం ఏమి నేర్చుకున్నాం? దైవిక ప్రేరేపణ పొందిన గ్రంథకర్తల చేత వాడబడిన సందర్భంలో దాని అర్థం ఏమిటో తెలిసిన మనకు "శుద్ధి" అనే పదం యొక్క అర్థం ఏమిటి? హృదయశుద్ధి స్వభావాన్ని పోషించటానికి మనం జీవించే మానసిక వాతావరణంలో కొన్ని పరిస్థితులు తప్పక ఎలా ఉండాలో మనం చూశాం. క్రింద ఉన్న షరతులను చూడండి.

1. పవిత్రమైన విషయాలను గూర్చి మనం తప్పక ఆలోచించాలి (ఫిలిప్పీ. 4:8; 2 పేతురు 3:1). కొన్ని విషయాలు అసలు ఏ మాత్రం ఆలోచింపబడకూడదు (కొలొస్స. 2:8). ప్రజలు ఆలోచించేలా చాలా విషయాలను ప్రస్తుత ప్రపంచ సమాచార విధానం అందుబాటులోకి తెచ్చింది. దానిలో ఎక్కువ భాగం అపవిత్రమైనదే. దానిని గూర్చి మనం ఆలోచించటం ప్రారంభిస్తామేమో అని జాగ్రత్తపడి మనల్ని, అలాగే మన పిల్లల్ని కాపాడుకోవాల్సి ఉంది. మనమేమి తింటామో అనే దానిమీద మన "శరీర" గుణం ఆధారపడియుంది. అలాగే మనమేమి ఆలోచిస్తామో అనే దానిమీద మన "స్వభావ"గుణం ఆధారపడి యుంది.
2. "క్రీస్తునందు" దేవుని పని అనేది జీవ నియమమును అనుసరించేదై వుంది; కాబట్టి, ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చటం అనేది క్రైస్తవుల కోసం ఆయన గురియై వుంది. ఒక విధంగా ఇది మన పవిత్ర హృదయాల నుండి వచ్చే క్రైస్తవ ప్రేమను బట్టి సంపూర్తి చేయబడుతుంది (1 తిమోతి 1:3-11; మత్తయి 5:21-26). తండ్రియైన దేవుని యెదుట ఉన్న నిష్కపటమైన భక్తి అంతరంగ పురుషుని స్థితిని చేరుతుంది. దుఃఖించే వాని యొక్క వైఖరులకు ఇది స్పష్టమైనది మరియు "లోకంలో ఉండియు మచ్చలేని"వారంగా మనల్ని మనం కాపాడుకోవటానికి కూడా ఇది స్పష్టమైనది. యాకోబు 1:27. పవిత్రమైన క్రైస్తవ భక్తి చట్టబద్ధమైన దానిలోకి గాని ఆచారబద్ధమైన దానిలోకి గాని ప్రవేశించదు. ప్రార్థన, పాటలు, కానుకలు అర్పించటం మరియు ప్రభురాత్రి భోజనంలో పాలుపొందటంతో పాటుగా క్రైస్తవులమైన మనం "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా" మన శరీరాలను సమర్పించు కుందాం -"ఇట్టి సేవ మీకు యుక్తమైనది." రోమా 12:1. మరొక మాటలో, ఒక క్రైస్తవుని నీతి సేవ అనేది ఒక పరిశుద్ధమైన వ్యక్తి చేత మాత్రమే చేయ బడుతుంది. పరిశుద్ధత, పవిత్రత మరియు హృదయశుద్ధి అనేవి ఈ లేఖనంలో పర్యాయపదాలు.
3. ఒకని ప్రవర్తన గనుక దేవుణ్ని సంతోషపెట్టేదిగా ఉండాలంటే అంతరంగ పురుషుని యొక్క అన్ని సామర్థ్యాలు తప్పక పవిత్రమైనవిగా ఉండాలి. పవిత్రమైన మనస్సాక్షి లేకుండా ఒకడు మనస్సులోను హృదయంలోను పవిత్రంగా ఉండలేడు. అతడు లేదా ఆమె పవిత్రమైన మనస్సు మరియు హృదయం లేకుండా పవిత్రమైన మనస్సాక్షిని కలిగియుండటం సాధ్యం కాదు. ఉపోద్ఘాతంలో ఉన్న లేఖనాలను మరొకసారి చూడండి. పిల్లలు పవిత్రమైన హృదయాన్ని కలిగియుంటారు; అయిననూ, ఆదాముతో వారికున్న సంబంధాన్ని బట్టి, వారు అపవిత్రులుగా మారతారు. వారు పాపులుగా మారతారు (రోమా 5:12). మన క్రొత్త జన్మలో క్రైస్తవులమైన మన కోసం దేవుని పని ఖచ్చితంగా అవసరమై వుంది. శుద్ధ హృదయ వైఖరిని తిరిగి అభివృద్ధి చేయటానికి ఇది అవసరం (కొలొస్స. 2:11,12; 1 పేతురు 1:22). జీవించు ప్రాణి యొక్క రెండు మూలకాలు -ఒకటి దేవుని

నుండి వచ్చిన ఆత్మ మరియు అది ఉంచబడిన శరీరం (ప్రసంగి 12:7; 2 కొరింథీ. 5:6-9). ఆత్మ -మనస్సును, హృదయాన్ని మరియు మనస్సాక్షిని ఆవరిస్తుంది.

4. "శుద్ధ హృదయ" వైఖరి అభివృద్ధి పరచబడక ముందు జీవించు ప్రాణి యొక్క మూలకాలన్నీ పవిత్రపరచబడాలి. "శుద్ధ హృదయం" కలిగియుండటానికి మార్గం యదార్థత, ఒకని సామర్థ్యాలన్నీ తన జీవితంలో అధిగమిస్తున్న ఉద్దేశానికి తప్పక సరిపడేవిగా ఉండాలి. ఒక యోగ్యమైన ఉద్దేశం కొరకు ఒక వ్యక్తి యొక్క ఆతృత అనేది వ్యక్తిత్వం యొక్క యదార్థత పైన మరియు గుణం యొక్క యదార్థత పైన విలువైన ప్రభావం కలిగి యుంటుంది. అధిగమించిన ఉద్దేశం ఒక వ్యక్తి ఎల్లప్పుడూ గురిని చూడగలిగేలా చేస్తుంది.
5. క్రైస్తవుని గురి ఏమిటంటే "ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుట." మత్తయి 6:33. మన పరలోకపు తండ్రి పరిపూర్ణుడైయుండెను గనుక మనం కూడా పరిపూర్ణులమైయుండాలని కోరుకుంటాం. మత్తయి 5:48. "జీవమునకు పోవు ఇరుకైన ద్వారము"ను అనుసరించటమే మన గురి. మత్తయి 7:14. మన "స్వభావము" కొరకు మనం ఒక ఆరోగ్యకరమైన మానసిక/ఆత్మీయ పునాదిని మనం కట్టుచున్నాం కనుక మనం బలమైన వారంగా ఉండి ధైర్యంగా ఉంటాం. మన కొరకు దేవుని కొరకు మరియు ఇతర ప్రజల కొరకు మనం మంచి ఫలం ఫలించాలని కోరుతున్నాం (మత్తయి 7:17,24). మన జీవాత్మంతటిని పటిష్టపరచే అధిగమించగల గురిని మనం కలిగియున్నాం. "నీవు నన్ను తెలిసికొనుట నేర్చుకున్నావు, కాబట్టి నేను నిన్ను ఎరుగుదును" అని తీర్పు దినమున యేసు చెప్పటం మనం వినాలని కోరుకుందాము (మత్తయి 7:21-23).

పరిశుద్ధులైన మరియు పవిత్రులైన క్రైస్తవులు దేవుడ్ని చూస్తారు (హెబ్రీ. 12:14). శుద్ధ హృదయం గలవారు చెడు వాంఛల నుండి బుద్ధిపూర్వకమైన అపరాధం నుండి మరియు ఉద్రేక పూరిత అపరాధం నుండి విడుదల కలిగియున్నారు (రోమా 13:14). మన శుద్ధమైన స్థితిని బట్టి లేదా అపరాధం లేని స్థితిని బట్టి దేవుడ్ని చూడగలిగే స్థితి ఉంది; అంటే ఇతరులు చేసేదానిలో, చెప్పేదానిలో దేవుడ్ని మానసికంగా గ్రహించటం. మన ఆత్మలు మరియు ఇతర ప్రజల ఆత్మలు దేవుని పోలికలో చేయబడ్డాయి. యాకోబు 3:9. మనం ఇతర ప్రజలతో మనల్ని మనం ఏ మాత్రం కొలుచుకోము (2 కొరింథీ. 5:12; 10:12).

ఈ వైఖరిని కలిగియుండటాన్ని వృద్ధి చేసుకోవాలని ఆయన రాజ్య పౌరుల కోసం దేవుడు దీనిని సాధ్యపరిచాడు. మన విశ్వాసాన్ని బట్టి మన పాపాలను తొలగించి మనల్ని నీతిమంతులుగా లెక్కించే ఒక మానసిక వాతావరణాన్ని ఆయన అను గ్రహించాడు. కాబట్టి మనం పవిత్రులం; అంటే మనం దేవుని చేత పరిశుద్ధులని పిలువబడ్డాము. మనకు అపరాధ భావం లేదు. మనలో మనం దాచుకున్న పాపం, అపరాధం ఏదీ లేదు గనుక ఇతరులలో పాపాలను మనం చూడగలుగుతున్నాం. ఈ స్థితి మన తోటి వ్యక్తి పట్ల సందేహం లేకుండా చేస్తుంది. మన స్వంత పాపాలను కప్పుకొనుటకై ఇతర ప్రజల పాపాలను ఎత్తి చూపాల్సిన అవసరత లేదు. మన తోటి మానవుని యొక్క సమర్థవంతమైన మంచితనాన్ని మనం చూసి విశ్వసించగలుగు తున్నాం.

యేసు ఇతరుల వైపు చూసినప్పుడు మన కోసం ఆయన శుద్ధ హృదయ వైఖరిని కనుపరిచాడు. ఉండవలసిన దాని కంటే ఎక్కువ సామర్థ్యత కలిగియుండు వ్యక్తిని ఆయన చూచాడు (లూకా 7:44-50). మనం ఇతరులను విశ్వసించినప్పుడు వారి భవిష్యత్తు జీవితం కోసం మనం కలిగియున్న ఆశలను వారు చేరుటకు అది కారణ మవుతుంది. అది వారిని సాధించుటకు పురిగొలుపుతుంది.

యేసు చెడును చూడకుండా తన కన్నులు మూసుకోలేదు. ప్రజలు ఎలా మారగలరో యేసు చూశాడు. యేసు అతడు మారగలడని ఎరిగిన వ్యక్తిత్వాన్ని పేతురు అభివృద్ధి పరచుకున్నాడు. కనుక చెడును చూడకుండా మన కన్నులు మూసుకోనక్కర లేదు కాని దానిని గద్దించి అది పోయేలా దేవుని చిత్తం కోసం ఎదురు చూడాలి. ఏ ఒక్కరూ నశించటం ఆయనకు ఇష్టం లేదు (1 తిమోతి 2:4).

శుద్ధ హృదయం గలవారు ఎల్లప్పుడూ ఇతరులలో మంచి కోసం చూస్తారు. వారి విశ్వాసం దానిని కనుగొనుటకు ఏ మాత్రం అలసిపోనంతటిది. ఇది వారి ఇతర కోరికలన్నిటిని పటిష్టపరిచే ఒకే ఒక్క ఉద్దేశాన్ని వారికిస్తుంది. ఒక ఉదాహరణ ఏమనగా మంచి తండ్రి మంచి తల్లి. తల్లిదండ్రులు వారి బిడ్డలలో శ్రేష్టమైనది చూసే వరకు బిడ్డలలో కలిగియున్న వారి విశ్వాసం అలసిపోదు. వారి బిడ్డలు పెరుగుచుండగా ఆరోగ్యకరమైన వ్యక్తిత్వాలను అభివృద్ధి చేసుకునే నిమిత్తం వారి పిల్లలకు సహాయం చేయటానికి వారు ఒకే ఒక్క ఉద్దేశాన్ని కలిగియున్నారు. వారు పవిత్రమైన దర్శనాన్ని కలిగియున్నారు మరియు వారి దర్శనాన్ని బిడ్డలు నెరవేర్చేలా వారికి సహాయం చేసే దృష్టిని వారు ఎన్నడూ పోగొట్టుకోరు. ఇది వారి ప్రతీ కార్యాన్ని ప్రేరేపిస్తుంది మరియు వారి ప్రతీ స్వభావాన్ని నిశ్చయిస్తుంది.

మనుష్యులందరి యెడల మనమిలాంటి వైఖరిని కలిగియున్నప్పుడు మనం దేవుడ్ని చూడగలం. ఆయన ఆత్మీయ జీవ నియమాలలోనికి మనం అంతర్దృష్టిని కలిగియుండగలం. ఆయన రాజ్య పౌరులంగా సాధకము చేసే విశ్వాసం ద్వారా మనం అభివృద్ధి చెందుతూ పరిపక్వత చెందుచుండగా మన జీవితాలలో ఆయన నియమాన్ని ఒక భాగంగా మనం చేయగలం. ఆయన ఆత్మీయ జీవ నియమాలు మన హృదయాలను ఎంతగా పాలిస్తాయో అంతగా ఆయన రాజ్యం మన హృదయాలలోనికి వస్తుంది. మనం సంతోషం కలిగి ఉంటాము.

## చర్చ కోసం ప్రశ్నలు

1. శుద్ధ హృదయాన్ని కలిగియుండటం సాధ్యమయ్యేలా తన బిడ్డల కోసం దేవుడు ఏం చేసాడు?
2. యేసు తన జీవితంలో శుద్ధ హృదయంగల వైఖరిని కనుపరచిన ఒక ఉదాహరణను తెలియజేయండి.
3. ఈ వైఖరి సాధకం చేయబడు ఆధునికమైన ప్రస్తుత దినానికి సంబంధించిన ఒక ఉదాహరణను తెలియజేయండి.
4. సాధారణంగా మనుష్యులందరి పట్ల శుద్ధ హృదయ స్వభావానికి వ్యతిరేకంగా పెట్టబడుచున్న కొన్ని విషయాలు ఏమిటి?
5. పటిష్టమైన వ్యక్తిత్వాన్ని కలిగియుండుటకు ఒక వ్యక్తికి కావలసింది ఏమిటి?
6. హృదయశుద్ధి గలవారమవుటకు ఇతరుల చెడును చూడకుండా మనం కళ్లు మూసుకోవాలా? వివరించండి.
7. పరిశుద్ధునిగా ఉండటానికి మరియు "శుద్ధ హృదయం" కలిగియుండటానికి మధ్య తేడా ఏమిటి?
8. ప్రతి వ్యక్తి జీవితాన్ని ఏ అనుకూలస్థితి నుండి చూడాలి?
9. ఒక వ్యక్తి యొక్క హృదయం మరియు మనస్సుపై అపవిత్రమైన మనస్సాక్షి ప్రభావం ఎలా ఉంటుంది?
10. ఒకని ప్రవర్తనతో పాటుగా పని చేయటానికి మనస్సు మరియు హృదయం యొక్క స్థితి ఏమిటి?